
మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 80 | ఆదివారం 16 మార్చి 2025 | గురువారం 20 మార్చి 2025 | వెల : 2-00




## గేట్స్ ఫౌండేషన్‌తో
# ప్రభుత్వం ఒప్పందం

**విద్య, వైద్యం, సాగు రంగాల్లో టెక్నాలజీ వినియోగానికి సహకారం**

**ఢిల్లీలో బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటీ**

**ఈ ఒప్పందం చరిత్రాత్మకం**

**స్వర్ణాంధ్ర సాధనలో కీలక పాత్ర**

**అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆధునిక టెక్నాలజీ వినియోగం**

**సమర్థంగా, వేగవంతంగా సేవలు**

**త్వరలో రాష్ట్రానికి బిల్ గేట్స్ రాక**

**1995 నుంచి స్నేహ బంధం: సీఎం**

**టెక్నాలజీ వినియోగంలో చంద్రబాబు దార్శనికుడు: గేట్స్**

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

ఆంధ్రప్రదేశ్‌తో 'గేట్స్ ఫౌండేషన్' చేతులు కలిపింది. కీలక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు, సమర్థంగా సేవలందించడంలో ప్రభుత్వానికి సహకరించేందుకు ముందుకు వచ్చింది. ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ విని యోగం పెంపొందించడం, కృత్రిమ మేధ (ఏఐ) వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ఉమ్మడి కార్యాచరణ ప్రారంభిం చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ నిర్ణయించాయి. బుధ వారం ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, గేట్స్ ఫౌండేషన్ అధినేత, మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సమావేశమయ్యారు. దాదాపు గంట సేపు కీలక చర్చలు జరిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ అవగాహన ఒప్పంద పత్రం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ఆయా రంగాల్లో ఖర్చు తగ్గించడంతో పాటు విస్తృత ప్రయోజనాలు కలిగేలా పనిచేయనున్నాయి.

**అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తాం**

బిల్ గేట్స్‌తో సమావేశం తర్వాత చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిల్ గేట్స్‌తో సమావేశం అద్భుతంగా, ఫలవం తంగా జరిగిందని, తమ మ?ధ్య కుదిరిన ఒప్పందం చరిత్రాత్మకమైనదని అభివర్ణించారు. 1995 నుంచీ బిల్ గేట్స్‌తో తనకు స్నేహ సంబంధాలు న్నాయని, తమ భేటీ కొనసాగుతూ వస్తోందని గుర్తు చేసుకున్నారు.

ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన విషయంలో ప్రజా సంక్షేమం, సేవలు సమర్థంగా, వేగంగా అందించేందుకు అధు నాతన టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్‌లో ఎదుర్కొనే సమస్యలను కూడా దీనివల్ల పరిష్కరించడం సాధ్యమవుతుం దన్నారు. 2047 కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనే లక్ష్యానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, తమ లక్ష్యం సాధించేందుకు బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ఏర్పడిన ఈ భాగస్వామ్యం కీలక - మిగతా3లో



## భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది

- ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష
- వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం
- సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆవిష్కర్త)..
- తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్.

## ఏపీ ప్రజలకు
# గుడ్ న్యూస్

**విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం నిధుల మంజూరు**

**కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక**

**ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక**



స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం కేంద్రం బుధవారం నిధులు మంజూరు చేసింది. ఈ రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ ప్లాన్ గడువు ఐదేళ్లు దాటి పోయింది. ఈ నేపథ్యంలో తిరిగి మరోసారి ఈ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం కోరింది. కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక చేసింది. ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక చేసింది. విశాఖపట్నంలో రూ. 84.47 లక్షలు, - మిగతా3లో



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు

- యూపీఐ లావాదేవీలపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం!
- భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి.
- ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది
- దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం

## ఏపీలో
# పారిశ్రామిక నవశకం

- అశోక్ లేల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- వైసీపీ పాలనలో పారిశ్రామికరంగం దెబ్బతింది
- పలు సంస్థలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయి
- చంద్రబాబు సీఎం కావడంతో మళ్లీ ఏపీ బ్రాండ్
- పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పిస్తున్నాం
- వ్యాపార అనుకూల వాతావరణం సృష్టిస్తున్నాం
- ప్రభుత్వంపై నమ్మకంతో 7 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎస్క్రో ద్వారా ప్రోత్సాహకాలు నేరుగా జమ: లోకేశ్



స్వర్ణసాగరం విజయవాడ

అశోక్ లేల్యాండ్ ప్రారంభంతో ఏపీలో పారిశ్రామిక నవశకం ప్రారంభమైందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ సంస్థ ప్రారంభం కావటం రాష్ట్ర పారిశ్రామికరంగ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని చెప్పారు. విజయవాడ మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్ బాడీ ప్లాంట్‌ను బుధవారం లోకేశ్ ప్రారంభించారు. అంతకుముందు ఆ కంపెనీ తయారు చేసిన డబుల్ డెక్కర్ బస్సులో ప్లాంటును సందర్శించారు. ఆవరణలో మొక్క నాటారు. రిబ్బన్ కట్ చేసి ప్లాంటును ప్రారంభించారు. తర్వాత అశోక్ లేల్యాండ్ తయారు చేసిన ఎంఎసఆర్టీసీ బస్సులను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. 'టీడీపీ ప్రభుత్వ హయాంలో మల్లవల్లిలో 1,360 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్‌ను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. టీడీపీ ప్రభుత్వం 450కు పైగా కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటే వైసీపీ వేధింపుల కారణంగా చాలావరకు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాలేదు. ఆ పాలనలో నష్టపోయిన పారిశ్రామిక సంస్థల్లో అశోక్ లేల్యాండ్ కూడా ఒక టి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలోనే అత్యధిక పన్ను చెల్లింపుదారులలో ఒకరైన అమరరాజా, లులు వంటి భారీ పెట్టుబడిదారీ సంస్థలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్నాయి. జాకీ వంటి కంపెనీలు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో మళ్లీ ఏపీకి 'బ్రాండ్' వచ్చింది. అశోక్ లేల్యాండ్ అత్యాధునిక బస్సు తయారీ కర్మాగారం ప్రారంభోత్సవానికి రావటం గొప్పగా భావిస్తున్నా. పాదయాత్ర సందర్భంగా మల్లవల్లికి వచ్చినపుడు అశోక్ లేల్యాండ్‌ను తిరిగి తీసుకువస్తానని హామీ ఇచ్చాను. ఆ ఎన్నికల హామీ నెరవేరినందుకు సంతోషంగా ఉంది' అని చెప్పారు.

**4,800 బస్సుల తయారీ సామర్థ్యం**

ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. - మిగతా3లో



## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే

- శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి
- నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం
- ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం
- ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం.
- దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నాం
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు



## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది

- పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవు
- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మాత్రమే సూచిస్తుంది
- పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసు మార్పుపై లోక్‌సభలో కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి..!

# మర్రి రాజశేఖర్‌కు బుజ్జగింపులు!

**చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం**

**రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్న మర్రి**

**వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు.**

**వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు సమాచారం**

స్వర్ణసాగరం అమరావతి

వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. కాసేపటి క్రితమే శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి చైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయ త్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకో వాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ - మిగతా3లో



# భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది

**న్యూఢిల్లీ:** తొమ్మిది నెలలు అంతరిక్షంలో గడిపిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్ బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. అంతరిక్ష నౌకలో లోపం కారణంగా, వారు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు అక్కడి నుంచి తిరిగివచ్చిన వీరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లకు స్వాగతం పలుకుతూ 'భూమి ఇన్నాళ్లూ మిమ్మల్ని మిస్ అయ్యింది' అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ తాను సునీతా విలియమ్స్‌తో పాటు ఉన్న ఫొటోను షేర్ చేస్తూ ఇలా రాశారు 'స్వాగతం, #Crew9! భూమి మిమ్మల్ని మిస్ అయింది. ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష. సునీతా విలియమ్స్, #Crew9 వ్యోమగాములు పట్టుదల అంటే ఏమిటో మనకు మరోసారి చూపించారు. వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం. కలలు కనే ధైర్యం.. ఆ కలలను నిజం చేసే ధైర్యం కలిగి ఉండటం. సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆవిష్కర్త).. తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్. ఆమె సురక్షితంగా తిరిగి రావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి చాలా గర్వపడుతున్నాను. ఖచ్చితత్వం, అభిరుచిని కలగలిస్తే.. సాంకేతికత పట్టుదలను కలబోస్తే ఏమి జరుగుతుందో ఆమె నిరూపించారు' అని ?ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సునీతా విలియమ్స్ భారత సంతతికి చెందిన వ్యోమగామి.



ఆమెకు ఇది మూడవ అంతరిక్ష ప్రయాణం. సునీత ఇప్పటివరకు మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. సునీత 1965, సెప్టెంబర్ 19న ఒహియోలోని యూక్లిడ్‌లో జన్మించారు. అతని తండ్రి దీపక్ పాండ్య గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని ఝులసన్‌కు చెందినవారు. అత్యధికంగా అంతరిక్షంలో నడిచిన మహిళగా విలియమ్స్ రికార్డు సృష్టించారు. సునీతా విలియమ్స్ 2007,2013లలో భారతదేశాన్ని సందర్శించారు. 2008లో సునీతకు పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ సునీతా విలియమ్స్ కు ఒక లేఖ రాస్తూ, ఆమెను భారత పుత్రిక అని అభివర్ణించారు. ప్రధాని మోదీ సునీతను ఈ లేఖలో భారత్‌కు రావాలంటూ ఆహ్వానించారు.

# ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే

విదేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైసీనా డైలాగ్ –2025లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ



సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు.

# ఒసామాబిన్ లాడెన్ ప్రస్తావన చేసిన ఏక్‌నాథ్ షిండే

**ముంబై:** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి తొలిగించాల్సిందేనంటూ జరుగుతున్న వివాదం ముదురుతోంది. ఈ అంశంపై మహారాష్ట్ర శాసనండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారంనాడు గందరగోళం చెలరేగింది. దీనిపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథా షిండే మండలిలో మాట్లాడారు. ఔరంగబేజ్‌ను కొందరు కొనియాడుతుండటంపై విసుర్లు విసిరారు. ఔరంగజేబును ఒసామాబిన్ లాడెన్‌తో పోల్చారు. తమ గడ్డపై ఒసామాబిన్ లాడెన్‌ను పూడ్చిపెట్టేందుకు అమెరికా నిరాకరించిందని, అతని మృతదేహాన్ని సముద్రంలో గుర్తుతెలియని ప్రాంతంలో డిస్పోజ్ చేసిందని చెప్పారు. తద్వారా లాడెన్‌ను ఎవరూ కీర్తించకుండా అడ్డుకట్ట వేసిందని అన్నారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఓ వైపు రైట్ వింగ్ సంస్థలు డిమాండ్ చేస్తుంటే ఆయనను కీర్తించడం ఏమిటని షిండే నిలదీశారు. "ఔరంగబేబు ఎవరు? మన రాష్ట్రంలో ఆయనన కీర్తించడానికి మనం ఎందుకు అనుమతించాలి? రాష్ట్ర చరిత్రలో ఆయన ఒక మాయని మచ్చ" అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరాఠా రాజు ఛత్రపతి శంజీరాజేను ఇస్లాంలోకి మారాలని ఔరంగబేబు ఛాన్స్ ఇచ్చినా అందుకు శంభాజీ ఒప్పుకోలేదని, దీంతో ఆయనను చిత్రహింసపెట్టి మరీ చంపారని గుర్తుచేశారు. అమెరికా సైతం ఒసామా బిన్ లాడెన్‌ను ఎవరూ కీర్తించడానికి తావీయకుండా, సొంత గడ్డపై కాకుండా సముద్రం మధ్యలో అతని మృతదేహాన్ని పూడ్చేసిందని అన్నారు దేవేంద్ర ఫడ్నవిస్ పాలనను ఔరంగజేబు పాలనతో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్



సప్కల్ పోల్చడాన్ని కూడా షిండే తిప్పికొట్టారు. ఔరంగజేబు, ఫడ్నవిస్ ఒకటేనా అని నిలదీశారు. ఔరంగబేజు శత్రువుల పట్ల వ్యవహరించిన రీతిలో ఫడ్నవిస్ ఎప్పుడూ ఇతరుల పట్ల వ్యవహరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మీపట్ల అనుచితంగా ప్రవర్తించారా అని శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే అనిల్ పరబ్ వైపు తిరిగి ప్రశ్నించారు.

**నాగపూర్‌లో హింస**

ఔరంగబేజ్ సమాధిని తొలిగించాలనే వీహెచ్‌పీ డిమాండ్ల మధ్య ఒక మతగ్రంథం తగులబెట్టారనే వదంతులు వ్యాప్తి చెందడంతో గత సోమవారం సాయంత్రం నాగపూర్ మహల్ ఏరియాలో హింసాకాండ చెలరేగింది. దుండగులు పలు వాహనాలు, ఆస్తులకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 50 మందికి పైగా అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. నాగపూర్ హింసాకాండ ముందస్తు కుట్ర జరిగిందా అనే దానిపై విచారణ జరుపుతున్నామని, ఈ ఘటనలో 34 మంది పోలీసులు కూడా గాయపడ్డారని ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

# పోలీసులే దొంగను నిద్రలేపారు

**కర్ణాటక:** అర్ధరాత్రి వేళ ఇంటి చోరీకి వచ్చిన దొంగ ఆరవేసిన టవల్, పంచను చోరీ చేసి పక్కింటి మీద నిద్రించగా, మంగళవారం ఉదయం పోలీసులు అతనిని నిద్రలేపి ఠాణాకు తీసుకెళ్లారు. నవ్వు పుట్టించే ఈ తమాషా సంఘటన శివమొగ్గ నగరంలో జరిగింది. వివరాలు.. నగర శివార్లలోని సోమినకొప్ప టీచర్స్ కాలనీలో కుమార్ అనే వ్యక్తి ఇంటి పై అంతస్తులోకి ఓ యువ దొంగ చొరబడ్డాడు. అక్కడ ఉన్న బీరువాను తెరిచి చూడగా అందులో ఏమీ దొరకలేదు. టవల్, పంచ తదితర దుస్తులను తీసుకుని పక్కింటి మిద్దెపెన వాటిని పరచుకుని నిద్రించాడు. తెల్లవారగానే కుమార్ ఇంటి పైభాగంలో ఆరవేసిన దుస్తుల కోసం రాగా, గది తలుపులు, బీరువా తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆశ్చర్యపోయాడు. పోలీసులకు సమాచారమిచ్చాడు, వెంటనే పోలీసులు వచ్చి చూడగా పక్కింటిపై నిద్రిస్తున్న దొంగ కనిపించాడు. వినోబానగర ఎస్ఐ సునీల్, సిబ్బంది ఆ దొంగను నిద్ర లేపి పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు



ఢిల్లీ: కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో భాగంగా భీమ్–యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది. దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేవు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు పెరుగుతున్నాయి. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోంది. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు ఛార్జీలు విధించడంలేదు'అని తెలిపారు. దీంతో పాటు పలు కీలక నిర్ణయ తీసుకుంది. వాటిల్లో

అసోంలో బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా ఫ్యాక్టరీకి ఆమోదం
రూ.10,601 కోట్లతో అమ్మోనియా కాంప్లెక్స్ ఏర్పాటు
రూ.2,790 కోట్లతో దేశంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా
గోకుల్ మిషన్‌కు రూ.3,400 కోట్లు కేటాయింపు
రూ.4,500 కోట్లతో మహారాష్ట్రలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఆమోదం

## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది



ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్ సింగ్ బుధవారం వెల్లడించారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల పదవీ విరమణతో ఉత్పన్నమయ్యే ఖాళీలను భర్తీ చేసే విధానం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసులో మార్పులు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు.. సంస్థలు పదవీ విరమణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బంది వైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం ఉండదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. గత కొద్దిరోజుల కిందట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచనుందని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ వార్తలను కేంద్రం ఖండించింది. పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను సమయానుకూలంగా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వలోని మంత్రిత్వ శాఖలు, ఆయా విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పింది.

## నాగపూర్ హింసాకాండ ప్రధాన సూత్రధారి అరెస్టు



**నాగపూర్:** మహారాష్ట్రలోని నాగపూర్‌లో మార్చి 17న రెండు గ్రూపుల మధ్య చెలరేగిన హింసాకాండ ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హింసాకాండకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఫాహీమ్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. షాహీమ్ ఖన్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో నితిన్ గడ్కరిపై పోటీ చేశారు. ఇంతవరకూ పోలీసులు 50 మందిని అరెస్టు చేయగా, నాగపూర్‌లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుసగా రెండవ రోజైన బుధవారంనాడు కూడా కర్ఫ్యూ కొనసాగిస్తున్నారు. కాగా, నాగపూర్‌లో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోందని డీసీపీ రాహులవ్ మక్నికర్ తెలిపారు. 10 పోలీసు బృందాలు ఇంతవరకూ 50 మంది దుండగులను అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ కేసులో 19 మంది నిందితులను జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు (జేఎంఎఫ్‌సీ) రిమాండ్‌కు పంపింది. నాగపూర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండను రాష్ట్ర హెూం మంత్రి యోగేష్ కదమ్ ఖండించారు. ఇది చాలా సీరియస్ అంశమని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీసీపీ స్థాయి అధికారులు, పోలీసు సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. గత మూడు నాలుగేళ్లుగా మహారాష్ట్రలో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులపై చర్యలను తీవ్రతరం చేశామన్నారు. కాగా, ప్రజలు ప్రశాంతతను పాటించాలని కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కోరారు. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం కృషి చేయాలని, వాళ్ల నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ప్రభుత్వం కట్టడి చేయాలని కోరారు. నాగపూర్ హింసాకాండలో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని నేషనల్ కాగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ–ఎస్‌సీపీ) నేత రోహిత్ పవార్ సూచించారు.

హింసాకాండ ఇలా చెలరేగింది

మొఘల్ చక్రవర్తి ఔరంగబేబ్ సమాధి తొలగించాలనే డిమాండ్ నేపథ్యంలో ఒక మతానికి చెందిన పవిత్ర గ్రంథాన్ని తగులబెట్టారనే వదంతులు చెలరేగడంతో నాగపూర్‌లో పలు చోట్ల హింసాకాండ చెలరేగింది. హసన్‌పురి ఏరియాలో ఆందోళనకారులు రెచ్చిపోయారు. పలు వాహనాలను, ఆస్తులకు నిప్పుపెట్టారు. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్ రంగంలోకి దిగి పలువురిని అదుపులోనికి తీసుకుంది. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్‌లోని మహిళా పోలీసు అధికారిపై అల్లరిమూక అసభ్యంగా ప్రవర్తించినట్టు ఎఫ్ఐఆర్ సైతం నమోదైంది. ఈనెల17వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు మొదలైన హింసాకాండ రాత్రి 11.30 వరకూ కొనసాగింది.

# మర్రి రాజశేఖర్‌కు బుజ్జగింపులు!

-మొదటిపేజీ తరువాయి

కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాగా.. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి చైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ



వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్స్ట్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చనడుస్తోంది.

**త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ: మర్రి**

శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా చైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు.

**ఎమ్మెల్సీల ఒత్తిడి...**

ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. చైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను చైర్మన్ ఆమోదించలేదు. దీంతో ఈరోజు టీ బ్రేక్‌లో చైర్మన్‌ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్సీలు తమ రాజీనామాను ఆమోదించాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# వెంటాడుతున్న పాపాలు

**తిరుపతి :** సరిగ్గా రెండేళ్ల క్రితం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఆరోజే వైసీపీ ఓటమి ఖరారయింది. 2022 జులై లేదా ఆగస్టు నెలలో నలుగురైదు గురితో ఒక కీలక మీటింగ్ .. నాకు సన్నిహితుడైన ఒక అన్న నువ్వు కచ్చితంగా రావాలి అని తీసుకెళ్లాడు.. 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద చర్చ నడిచింది.. అధికారపార్టీ పరిస్థితి బాగాలేదు అని అందరి అభిప్రాయం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగులుతుందని తేల్చి చెప్పారు.. ఆ కీలక నేత మాత్రం సర్లే చూద్దాం అంటూనే అయినా ఏమవుతుందిలే అనేశారు. ఈ మీటింగ్ జరిగిన రెండు నెలల తరువాత ఊహించని అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలోకి వచ్చారు..పశ్చిమ రాయలసీమ మరియు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరూ నాకు సన్నిహితులే. రాజధాని పనులను సొంత ప్లానింగ్ తోనే... మరోవైపు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారం మీద మంచి రిపోర్ట్ అందుతుంది.. మంచి ప్లానింగ్ ,ఓట్ల ఎన్ రోల్ మెంట్ , ప్రతి మండల కేంద్రంలో ఆయన టీమ్ తరుపున మీటింగులు పెట్టడం .. పని బాగుంది.. ఎక్కడ కూడా టీడీపీ పెద్ద స్థాయి నాయకుల మీద ఆధారపడకుండా ఆయన టీమ్ పనిచేసుకుంటూ వెళ్తుంది.. గెలుపుకు ఏమి చేయాలో అది చేస్తున్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో వ్యక్తిగత పరిచయం లేదు కానీ ఆయన క్లాస్ మేట్స్ ,మిత్రులు చాలా మంది నాకు ఫ్రెండ్స్ .. మా శంకరన్న ,బి టెక్ రవి ఊ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్లాస్ మేట్స్ .. సో రాంగోపాల్ రెడ్డి గురించి బాగా తెలుసు మరో వైపు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చిన్నప్పుడు అంటే తాను చదివేటప్పుడు తెలుసు.. వాళ్ళ మేనబావ నాకు ఇంటర్లో క్లాస్ మేట్.. శ్రీకాంత్ తండ్రి ఈనాడు రామయ్య గురించి కూడా అప్పటి నుంచే తెలుసు.. ఈనాడు రామయ్య దగ్గుబాటి చంద్రబాబు వర్గాల వైరం మధ్య నలిగిపోయి ఏ పదవి పొందలేకపోయారు కానీ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి.. మా మార్కాపురం కూడా తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కిందికే వస్తుంది.. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా కుటుంబం కీలకంగా పనిచేస్తుంది.. మొదటి ఎమ్మెల్సీ (2007)విఠపు బాలసుబ్రహ్మణ్యం మా తండ్రి కాలేజ్ మేట్స్. 2023 జనవరి వచ్చింది.. అధికార వైసీపీ అభ్యర్థుల ప్రచారం ఎవరికీ అర్థం కాలేదు.. ఒక నియోజకవర్గం పోవటం స్థానిక ఎమ్మెల్యేతో కలసి వంద రెండు వందల మందితో మీటింగ్ పెట్టటం జగన్ కోసం ఓటు వేయండని అడగటం.. ఒక టీమ్ కానీ వార్ రూమ్ కానీ లేకుండా ప్రచారం జరిగింది.. టీడీపీ అభ్యర్థుల గెలుపు జనవరికే నిర్ధారణ అయ్యింది.. అనుకున్నట్లే సరిగ్గా రెండేళ్ల



కిందట ఇదే రోజు. 18 మార్చి 2023న కౌంటింగ్ జరిగింది ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మూడు వైసీపీ ఓడిపోయింది. విద్యా శాఖలో ఒక కీలక అధికారి ప్లానింగ్ వలన టీచర్స్ ఎమ్మెల్సీ లు రెండు వైసీపీ గెలిచింది.సరే.. ఎందుకు ఓడిపోయాం అని అంతర్మథనం జరిగిందా అంటే నాకు తెలిసి లేదు... మా ఓటర్లు వేరే ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందు అన్నారు.. అది సజ్జల గారి నిజమైన అభిప్రాయం కాకపోవచ్చు.. మీడియాకు ఏదో ఒక సమాధానం చెప్పాలి కాబట్టి ఆమాట అన్నారనిపించింది.. అప్పటి నుంచే పునాదులు... 2023 జనవరి నుంచే వైసీపీ ఓటమికి పునాదులు పడ్డాయి.. అప్పటి నుంచి టీడీపీ ప్రతి స్టెప్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు వైపే పడింది.. వైసీపీ 2023 జనవరిలో మేలుకొని ఉంటే గెలిచినా గెలవకున్నా ఇంత ఘోరమైన ఓటమి పాలయ్యేది కాదు .మొన్న మార్చి రెండో తేదీన టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని ఒక పెళ్ళిలో కలిసి మాట్లాడాను.. నాలుగో తారీఖున కౌంటింగ్ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద ఆయన అభిప్రాయం అడిగాను .. గుంటూరు-కృష్ణా ఊ గోదావరి గ్రాడ్యుయేట్ గెలుస్తాం, ఉత్తరాంధ్ర టీచర్స్ ఓడిపోతాం అని చెప్పారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు, కంచర్ల శ్రీకాంత్ గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంచార్జులుగా పనిచేశారు.. ఉత్తరాంధ్ర టీచర్స్ లో అభ్యర్థి వీరి మాట వినలేదు.. అందుకే ఓడిపోతాం అని ఆయన అంచనా.. ఆయన అంచనాలు నిజమయ్యాయి.. పోలింగ్ రోజున... గుంటూరు-కృష్ణ పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు నాకు ,మా అన్నకు చాలా కాలంగా పరిచయం.. ప్రతి ఎన్నికకు ఆయనకు మేము చేయగల మద్దతు ఇస్తాం.. మొన్న కూడా ఫిబ్రవరి పదిహేనున కలిశాను .. టీడీపీ బలాన్ని తట్టుకోగలమా అనే అనుమానం అందరిలో ఉంది. అనుకున్నట్లే పోలింగ్ రోజు అధికారపార్టీ బలాన్ని చూపించింది.. సార్ ఓడిపోయిన రెండుసార్లు టీడీపీ అభ్యర్థి మీదనే కావటం విశేషం. ఉత్తరాంధ్ర టీచర్స్ ఓటమి ప్రభుత్వానికి టీచర్లు కర్రు కాల్చి వాత పెట్టారు అని నాటి ప్రతిపక్షం విమర్శించింది. ఈ మూడు అంటే టీడీపీ గెలిచిన రెండు గ్రాడ్యుయేట్ , ఓడిపోయిన టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వం మీద ప్రజా అభిప్రాయంగా చూడవలసిన అవసరం లేదు. సమర్థులైన నాయకులు.. ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉంది కాబట్టి గెలిచారనో ప్రభుత్వ పనితీరు బాగాలేదు అందుకే టీచర్స్ ఓడించారనో భావించవలసిన అవసరం లేదు..ఆ స్థాయి అభిప్రాయలు గ్రౌండ్లో ఇంకా ఏర్పడలేదు. టీడీపీ ఎన్నికలను ఎంత సీరియస్ గా తీసుకుంటుంది ఊ ఏ స్థాయిలో ఎన్నికలు చేయగలదో ఈ ఫలితాలు చెబుతాయి.భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఊ కంచర్ల శ్రీకాంత్ రూపంలో మాత్రం టీడీపీకి ఎన్నికలు చేయగలిగిన ఇద్దరు సమర్థమైన నాయకులు దొరికారు ... పూర్వ ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ మూడేళ్ళ నుంచీ కుప్పంలోనే కాపురం ఉంటూ చంద్రబాబు గారి ఎన్నిక కోసం పనిచేశారు.. ఇప్పుడు కూడా అక్కడే ఉంటున్నారు.

# వైసీపీ నేతల మెడకు లిక్కర్ స్కాం

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఎత్తుగడలతో పాటు ప్రత్యర్థులపై పై చేయి సాధించే క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్ని అమాంతం పెంచేసింది.సంపూర్ణ మద్య నిషేధంలో భాగమంటూ మద్యం విక్రయాలపై రకరకాల ప్రయోగాలు చేశారు. 2019 చివరిలో కొత్త లిక్కర్ పాలసీని వైసీపీ ప్రవేశపెట్టింది. మద్యం దుకాణాల స్థానంలో ప్రభుత్వమే మద్యం విక్రయించేలా వైన్ షాపుల్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఖజానాకు వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. అదే సమయంలో మద్యం బ్రాండ్లపై తీవ్ర విమర?శలు వచ్చాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఏపీలో మద్యం ధరల్ని పెంచేశారు. 2019 మే నెలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా అధికం కావడం, నాటుసారా వినియోగం పెరగడంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలతో సమానం చేశారు.ధరల్ని కొంత మేర తగ్గించిన మద్యం బ్రాండ్ల మతలబు మాత్రం ఐదేళ్ల పాటు సాగింది. జనం కోరుకునే బ్రాండ్లను కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే బ్రాండ్లను మాత్రమే కొనాల్సిన పరిస్థితి కల్పించారు. బ్రాండ్లతో సంబంధం లేకుండా రూ.150 నుంచి ధరల్ని ఖరారు చేసి మద్యాన్ని విక్రయించారు. దీంతో నాణ్యత లేని మద్యాన్ని కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందనే ఆక్రోశం ప్రజల్లో పెరిగింది. ఊరు పేరు లేని బ్రాండ్లను ఊరురా విక్రయించడంలో ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది.ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు రాజ్ కసిరెడ్డి కనుసన్నల్లో ఈ కొనుగోళ్ల తతంగం నడిచింది. మద్యం విక్రయాలను కేవలం నగదును మాత్రమే అనుమతించడం ద్వారా ఎప్పటికప్పుడు ముడుపులు నేరుగా ప్రభుత్వ పెద్దలకు చేరి ఉంటాయని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ఏపీబేవరేజీస్ కార్పొరేషన్ ఉద్యోగులను విచారించడంతో లిక్కర్ ఇండెంట్ల గుట్టు మాత్రం వీడింది. ఏ రోజు ఏ దుకాణానికి ఏ బ్రాండ్లు వెళ్లాలో కూడా ప్రభుత్వంలో కీలక వ్యక్తులే నిర్ణయించే వారు.మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో రూ.3వేల కోట్ల రుపాయల అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ముడుపులన్నీ చివరిగా ఓ చోటకు చేరినట్టు సాక్ష్యాధారాలు లభించాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు, ఎంపీ మిథున్ రెడ్డి వరకు చేరాయి. వైసీపీలో కీలకంగా ఉన్న నాయకుల్లో మిథున్ రెడ్డి కూడా ఒకరు. మరోవైపు మద్యం కొనుగోళ్లు, అక్రమాల వ్యవహారంలో వైసీపీ అగ్రనేతలపై కూడా చర్యలు ఉంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. మద్యం ప్రయోజనాలన్ని అంతిమంగా ఒకే చోటుకు చేరాయని దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల కాకినాడ సీ పోర్టు వ్యవహా?రంలో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా లిక్కర్ సిండికేట్ల అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. సాయిరెడ్డి గుట్టు విప్పితే వైసీపీ పెద్దలు చిక్కుల్లో పెడతారని ప్రచారం ఉంది.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

విజయవాడలో రూ. 81.68 లక్షలతో ప్లాన్‌ను సంస్థ రూపొందించనుంది. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నిధులు మంజూరు చేసింది.

## గేట్స్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. తనకు సమయం ఇచ్చి తన అభిప్రాయాలను పంచుకున్నందుకు, ఏపీ ప్రగతికి మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు అంగీకరించారని, తిరుపతిని కూడా సందర్శించాలని కోరానని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ ఎంఓయూ ద్వారా ఏఐ ఆధారిత పాలన, ఆరోగ్య, వ్యవసాయ, విద్యా రంగాల్లో గణనీయమైన ఫలితాలను సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా అనుసరించదగ్గ ప్రభావం చూపుతుందని చంద్రబాబు చెప్పారు.

**భాగస్వామ్య సంస్థలకు అండ**

ఎంఓయూ ప్రకారం ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాల్లో అధునాతన టెక్నాలజీని అందించే భాగస్వామ్య సంస్థలను గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం గుర్తిస్తాయని, ఈ సంస్థలకు ఫౌండేషన్ మద్దతు అందిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆరోగ్య రంగంలో అధునాతన టెక్నాలజీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించాయి. వ్యవసాయ రంగంలో ఏఐ ఆధారిత సలహా వేదికలతో పాటు వ్యవసాయాన్ని, వనరుల నిర్వహణను సమర్థంగా చేపట్టేందుకు ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ఏర్పాటు చేస్తారని తెలిపాయి.

**ఏపీ ఆదర్శంగా నిలుస్తుంది: బిల్ గేట్స్**

వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక దృక్పథంతో కోరుకోవడం హర్షణీయమని బిల్ గేట్స్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన, స్థానికంగా ఉత్పత్తి చేసే వైద్య పరికరాల ద్వారా అణగారిన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచాలని నిర్ణయించడం ముఖ్యమైన విషయమన్నారు.తర్వాత చంద్రబాబు అమరావతి బయలు దేరారు. సమావేశంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, ఎంపీ కృష్ణదేవరాయలు, రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సీఎంవో అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**జేపీ నడ్డాతో గేట్స్ సమావేశం**

కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాతో బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఆరోగ్య రంగంలో భారత్ పురోగతి గురించి చర్చించినట్టు నడ్డా 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**బిల్ గేట్స్‌తో భేటీ అద్భుతం: బాబు**

గేట్స్ ఫౌండేషన్ అధినేత బిల్ గేట్స్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని చంద్రబాబు 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామని పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌ను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు' అని బాబు పేర్కొన్నారు.

## ఏపీలో పారిశ్రామిక నవశకం



-మొదటిపేజీ తరువాయి

కేటాయించిన 75 ఎకరాల్లో మొదటి ఫేజులో 40 ఎకరాల్లో ప్లాంటును అభివృద్ధి చేశారు. ఈ ప్లాంట్‌కు ఏటా 4,800 బస్సులను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. మొదటిదశలో 600 ఉద్యోగాలు వచ్చాయి. రెండో దశలో 2 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికవేత్తలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాం. ఫలితంగా ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్ వంటి ప్రధాన సంస్థలు రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ఈ కంపెనీల ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పైన, మా ప్రభుత్వ నాయకత్వంపైనా నమ్మకం ఉంచినందుకు అశోక్ లేల్యాండ్, హిందూజా గ్రూప్ అధినేతలు అశోక్ హిందూజా, ధీరజ్ హిందూజా, సోమ్ హిందూజా, షేను అగర్వాల్, గణేశ్ మణి, స్విచ్ మొబిలిటీకి చెందిన మహేష్ బాబులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఇకపై పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఎస్క్రో ఎకౌంట్ ద్వారా నేరుగా జమ చేస్తాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఎండీ అభిషిక్త్, ఆర్‌టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ హిందూజా, ధీరజ్ హిందూజా, ఎండీ షేనూ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవికి ఇంకా టైముంది

**విజయవాడ :** నాగబాబుకు మంత్రి పదవి ఎప్పుడు? ఉగాదికి ఇస్తారా? లేకుంటే జూన్ లో పదవి ఇస్తారా? లేకుంటే మంత్రివర్గ విస్తరణ సమయంలో పదవి కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు కొద్ది నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నాగబాబు ఏ సభలోను సభ్యుడు కారు. అందుకే ముందుగా ఎమ్మెల్సీ ని చేసి.. ఆపై మంత్రిని చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఎమ్మెల్సీ కావడంతో మంత్రి పదవి ఎప్పుడు ఇస్తారు అన్నది ప్రశ్న.మరోవైపు బిజెపికి ఒక మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చారు. సంఖ్యాబలం బట్టి తమకు మరో మంత్రి పదవి ఇవ్వాలని బిజెపి పట్టుబడుతోంది. బిజెపికి ఒకే ఒక మంత్రి పదవి కేటాయించారు. కానీ ఆ పార్టీ నుంచి దాదాపు 8 మంది గెలిచారు. సుజనా చౌదరి తో పాటు విష్ణుకుమార్ రాజు మంత్రి పదవి ఆశిస్తున్నారు. క్యాబినెట్ లో ఉన్నది ఒకే ఒక్క మంత్రి పదవి. అందుకే ఆ పదవి జనసేనకు ఇవ్వాలా? బిజెపికి ఇవ్వాలా? అనే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు.అయితే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలి. అయితే అది ఇప్పుడు ఇస్తారా? కొద్ది కొద్ది రోజులపాటు ఆగిన తర్వాత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న మంత్రులు పదిమంది కొత్తగా గెలిచినవారే. రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అప్పట్లో సీనియర్లకు అవకాశం కల్పించి జూనియర్లకు పక్కన పెడతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే అంతవరకు మంత్రి పదవి అందని ద్రాక్షగా ఉంటుందన్నది ఒకసారి కొత్త టాక్.నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన పదవీకాలం ఆరేళ్లు. అందుకే మంత్రివర్గ విస్తరణ వరకు ఆయనకు వెయిట్ చేయిస్తారని తెలుస్తోంది. అప్పట్లో 25 మంది మంత్రుల్లో సగానికి పైగా ఉద్వాసన చెబుతారని.. వారి బదులు సీనియర్లకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ లెక్కన నాగబాబు అప్పటివరకు ఆగాల్సిందేనని కూటమి వర్గాలు చెబుతున్నాయి. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# పక్కాగృహ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 19:



నాగలాపురం మండలంలో పక్కా గృహ నిర్మాణాల చేపట్టిన బిసి,ఎస్సీ,ఎస్టి లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు స్థానిక గృహ నిర్మాణ శాఖ ఏ.ఈ బి.హరి బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏ.ఈ బి.హరి బాబు మాట్లాడుతూ గృహ నిర్మాణం చేపట్టిన బిసి,ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ 50 వేలు, ఎస్టి లబ్ధిదారులకు రు 75 వేలను ప్రభుత్వం ఆదనంగా మంజూరు చేస్తుందన్నారు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలకు ప్రభుత్వం ఒక లక్ష 80,000 రూపాయలను విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం ఈ ఆర్థిక సాయం దీనికి అదనమన్నారు. మండలంలో బిసి 73, ఎస్సీ 164,ఎస్టి 18, మండలం మొత్తం 255 పక్కా గృహాలు వివిధ స్థాయిలో నిర్మాణ దశలో ఉందన్నారు.ఇవన్నీ కూడా మే నెలకరకంతా పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ అద నపు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు.అదేవిధంగా నూతన గృహాలు నిర్మించుకోవాలనుకున్న లబ్ధిదారులు మీ ప్రాంతాలలోని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్కుకుల ధ్రువీకరణ పత్రం, సొంత స్థలం ఉన్న లబ్ధిదారులు జిరాక్స్ సమర్పించి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.మరింత వివరాలు కొరకు ఎంపీడీవో కార్యాలయంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటామని, పాత గృహ నిర్మాణ ఏదైనా బిల్లులు పెండింగ్లో ఉంటే వచ్చి పూర్తి వివరాలు తెలపాలని కోరారు.

# వెంకన్నపాలెం పొట్లపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 19

మండలంలోని వెంకన్నపాలెం పోట్లపూడి గ్రామాలలోవ్యవసాయాధికారి శిరీష రాణి వరి కొనుగోలు కేంద్రాలపై మరియు రైతు రిజిస్ట్రేషన్ లపై అవగాహన కల్పించారువరి కోతలు నిర్వహిస్తున్న రైతులందరూ తప్పని సరిగా ఆర్ఎస్కే లలో షెడ్యూలింగ్ చేయించుకోవాలని తేమశాతం చూపించుకోవాలి అని రైతులకు తెలిపారు రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన అవసరం లేదని వరి కొనుగోలు కేంద్రాలలో మంచి ధరకు పుట్టికి ?19720/ రూపాయలు ధర ఉంది కనుక కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు అవగాహన కల్పించారు తేమ శాతము 17 కంటే ఎక్కువ ఉంటే 1 శాతం తేడా తేమకు క్వింటాలుకు ఒక కేజీ ధాన్యము అనగా పుట్టికి 8.5 కేజీల ధాన్యం అదనంగా ఇచ్చి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు షెడ్యూలింగ్ చేయించుకున్న తర్వాత సొసైటీల ద్వారా గోనె సంచులు పొందవచ్చ నీ తెలిపారు హమాలి చార్జీలు రవాణా చార్జీలు రైతుకు ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు దళారీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు రైతులందరూ అవగాహనతో ధాన్యాన్ని మంచి ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాల్సిందని వివరించారు .ప్రతి రైతు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రిజిస్ట్రేషన్ అయిన రైతు మాత్రమే ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు అర్హుడని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏలు ఝాన్సీ అనూష. రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# అరగొండ అపోలో హాస్పిటల్ లో అధునాతన శస్త్ర చికిత్స



స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-19

తవణంపల్లి మండలం అరగొండ అపోలో హాస్పిటల్ నందు ఈరోజు డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి, డాక్టర్ కునాల్ పటేల్ అధునాతన పరికరాలతో మోకాలి శస్త్ర చికిత్స చేయడం జరిగింది. సుమారు ఒకగంట 30 నిమిషాలు సమయం పట్టే ఆపరేషన్ ఈరోజు అధునాతన పరికరాలతో కేవలం 30 నిమిషాల సమయములో శస్త్ర చికిత్స విజయవంతంగా చేయడం జరిగిందని జనరల్ మేనేజర్ డాక్టర్ వినోద్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల విద్యార్థులకుమజ్జిగ పంపిణీ



## ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని సూచన

ముత్తుకూరు స్వర్ణ సాగరం మార్చి 19

మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల విద్యార్థులకు వేసవి తీవ్రత దృష్ట్యా బుధవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్ర నిర్వహించి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు కష్టపడి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి రావాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ధైర్యంగా రాయాలని పేర్కొన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు లిఫ్ట్ ఇవ్వమని కోరితే వాహనదారులు సహకరించాలన్నారు

ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు రహీం సందూరి శ్రీహరి ఆంజనేయులు రెహమాన్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## కనిగిరి డీస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19



కనిగిరి మండలం లోని ZPHS గర్ల్స్ హై స్కూల్ నందు చదువుచున్న మైనర్ బాలిక పై అదే స్కూల్ నందు సైన్స్ టీచర్ గా పనిచేయుచున్న దద్దనాల వెంకట రంగారెడ్డి అనునతను లైగిక వేదింపులకు పాల్పడినట్లు, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాది మేరకు కనిగిరి డీస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ కేసు దర్యాప్తు చేసి సదరు ముద్దాయిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఒంగోలు కు తరలించడమైనది.కనిగిరి మండలంలో సదరు విషయం పై రాస్తా కోస్తా చేయుచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై మరియు ప్రభుత్వ స్కూల్ లోని విద్యార్థి మరియు ఉపాధ్యాయుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.

# రైతులకు అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

## అమరావతిలో నిర్వహించిన సమీక్షలో

## మంత్రులు ఎమ్మెల్యేలు కలెక్టర్ హెచ్చరిక



నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 19

రైతాంగానికి అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఎమ్మెల్యేలు కలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారుధాన్యం కొనుగోలు ప్రక్రియను సులభతరం చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారురైతు కుటుంబ సభ్యుల ఫోటోలు లేకుండానే కొనుగోలు ప్రక్రియ చేస్తామన్నారు తక్కువ ధర చెల్లించినాతరుగు నెమ్ముపేరుతో ఎక్కువ ధాన్యం తీసుకున్నాపోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.నిబంధనలను అతిక్రమించిన దళారులతోపాటు రైస్ మిల్లర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు .రైతులకు ఎక్కడసమస్య వచ్చినావెంటనే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారుఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులుఎన్ ఎం డి ఫరూక్ నాదెండ్ల మనోహర్ ఆనం రామనారాయణ రెడ్డి కలెక్టర్ ఆనంద్ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కావ్య కృష్ణారెడ్డి కాకర్ల సురేష్ పాల్గొన్నారు

# గృహ నిర్మాణాలకు అదనంగా నగదు అందుచేత

## హౌసింగ్ డి ఈ ఈ కోటిరెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19



గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు లబ్ధి చేకూరుస్తుందని దీనిని వినియోగించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని హౌసింగ్ డి ఈ ఈ కోటిరెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ ఏడవ సచివాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ బీసీ లబ్ధిదారులకు 50,000 ఎస్టీ లబ్ధిదారులకు 75,000 పర్వత ప్రాంత షెడ్యూల్ తెగలకు లక్ష రూపాయలు అదనపు సాయం అందిస్తుంది కనుక ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ ముసలయ్య వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ షంషీర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం మార్చి 19

ఈరోజు బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప. మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ వారితో పాటు 20 మంది వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఈరలక్కప్ప బాగున్నావా అంటూ ఆప్యాయంగా పులకరిస్తూ మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి రావాలని ఎస్ ఎల్ ఈరలక్కప్ప ను పిలుపునిచ్చారు. మడకశిర నియోజకవర్గానికి ఇన్చార్జిగా ఎస్ ఎల్ ఈరలక్కప్పనే కొనసాగుతారు అని భరోసా ఇవ్వడం జరిగినది. అదేవిధంగా మడకశిర నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ఉష శ్రీ చరణ్, మడకశిర నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలపై విద్యార్థులకు అవగాహన



నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 19:

నాగలాపురం మండలం బీరకుప్పంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసి బయట వచ్చిన విద్యార్థులకు నాగలాపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మధుసూదన్,జాకీర్ హుస్సేన్,రెడ్డప్ప, వేలాయుధం,హరినాథ్ తమ కళాశాలలోని ఉన్నటువంటి ఎం.పీ.సీ, బై.పి.సి,సి.ఈ.సి,హెచ్.ఈ.సి,ఒకేషనల్ గ్రూపులు తెలుగు,ఇంగ్లీష్ మీడియాలో అనుభవమైన అధ్యాపకులు చేత బోధించడం జరుగుతుందని,మా కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,నోట్ బుక్కులు, బ్యాగులు,కూటమి ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం,కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి రు 15 వేలు ప్రభుత్వం అందిస్తుందని, కళాశాలలో మరి ఎటువంటి ఫీజులు లేవని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను విద్యార్థులకు పంచిపెట్టారు.

# జగనన్నను మర్యాద పూర్వకంగా కలిసిన మోరుబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి



గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 19

నేడు బుధవారం తాడేపల్లిలోని సంక్షేమ సారథి, మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మన శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన మోరుబాగల్ సర్పంచ్ తిప్పేస్వామి. ఈ సందర్భంగా మోరుబాగల్ పంచాయతీలో పార్టీని బలోపేతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అభివృద్ధి చెందటమే ముఖ్య లక్ష్యం

**బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్ రావు**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19**

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు బుధవారం ప్రకాశం జిల్లాలో పర్యటించారు.ప్రకాశం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు సోమరాజులు ఆధ్వర్యంలో జరిగిన మొదటి సమావేశం పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వాణిజ్య విభాగ సదస్సు కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధి కొరకు మరియు బీసీల అభివృద్ధి కొరకు అనేక విధాలుగా పాటుపడుతున్నారని దీనిలో భాగంగా ఇప్పుడు వాణిజ్యపరంగా కూడా బీసీల అభివృద్ధి చెందాలని సత్సకల్పంతో సరికొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారు అని అన్నారు. బీసీ సంఘంలో వాణిజ్య విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో వాణిజ్యపరంగా సమావేశాలు నిర్వహిస్తూ ఈ సమావేశాల్లో బీసీలందరూ వారి వారి వ్యాపార అవకాశాలను మరియు అనుభవాలను పంచుకుంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ వ్యాపారంగా మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర అధ్యక్షులు వారి ఆలోచన అని అన్నారు.దీనిలో భాగంగా మొదటగా ప్రకాశం జిల్లాలో జరిగిన మొదటి సమావేశంలో కనిగిరి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.




# అర్బన్ ఆరోగ్యం కేంద్రం పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి



**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19**

అర్బన్ ఆరోగ్య కేంద్ర పనులు నాణ్యతతో త్వరగతంగా పూర్తి చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీ ప్రాంతంలో నిర్మితమవుతున్న అర్బన్ హెల్త్ సెంటర్ సుమారు 80 లక్షల రూపాయల విలువతో నిర్మితమవుతున్న సదరు పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వంలో రెండు ఆరోగ్య కేంద్రాలు మంజూరయి ఒకొక్కఆరోగ్య కేంద్రం నిర్మాణం విలువ సుమారు 80 లక్షల రూపాయలని, గుత్యాదారుని నిర్లక్ష్యం వలన ఇప్పటికే ఆలస్యమైందని సదరు నిర్మాణమును త్వరగా పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పచెప్పినచో వెంటనే ఆ భవనంలో కొత్తగా ప్రారంభించి ప్రజలకు ఉచిత ఆరోగ్య సదుపాయం అందించే దిశగా అందరు పనిచేయాలని కోరినారు ఇప్పటికే నిర్మాణం చాలా ఆలస్యమైంధని కావున గుక్కేదారుడు గుప్తేదారుడు వెంటనే చదర పనిని సదరు పనిని వెంటనే నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సూచించారు. దేవాంగనగర్ ఆరోగ్య కేంద్రం నిధుల కొరత వలన పనులు ఆగిన దృష్ట్యా ప్రత్యేకమైన నిధులు 35 లక్షలు మంజూరు చేయించి టెండర్లు కూడా ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలో సదరు ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తామని ఈ రెండు ఆరోగ్య కేంద్రాలు ఉపయోగవస్తే చాలా మటుకు ప్రజలకు ఆరోగ్యపరంగా ఉపయోగంలో వస్తాయని మరియు ఆరోగ్య కేంద్రాలకు సరిపడా సామాగ్రి రెడీగా ఉందని త్వరలో రెండు ఆరోగ్య కేంద్రాలు పనులు పూర్తి చేయించి శాసనసభ్యుల ద్వారా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి చేస్తామని చైర్మన్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఈ కోటేశ్వరరావు ప్లానింగ్ కార్యదర్శి నారాయణ టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సింగంపల్లి శ్రీహరి సేవలు చిరస్మరణీయం...



**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్.. రోగులకు పండ్లు పంపిణీ**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19**

దివంగత సింగంపల్లి శ్రీహరి సేవలు చిరస్మరణీయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు, బుధవారం గానుగుపెంట కరణం మరియు పంచాయతీ కార్యదర్శి గా వివిధ హెూదాల్లో పనిచేసిన సింగంపల్లి శ్రీహరి నిత్యం ప్రజల్లో ఉండేవాడని ఆయన అన్నారు, ప్రభుత్వ ఉద్యోగిగా నిజాయితీగా పని చేసిన వ్యక్తి శ్రీహరి రావు అని కనిగిరి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఐ వి నారాయణ అన్నారు, 23వ వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు, 23 సంవత్సరాలు అయినప్పటికీ సింగంపల్లి శ్రీహరి జ్ఞాపకాలు గుర్తుపెట్టుకోవడం మరిచిపోనిది అని కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల మల్లికార్జున రావు అన్నారు, సింగంపల్లి శ్రీహరి రావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సింగంపల్లి శ్రీహరి రావు కుటుంబ సభ్యులు సింగంపల్లి లక్ష్మీ నరసమ్మ కుమారులు సింగంపల్లి రమణారావు , రాంప్రసాద్, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, హనుమంతరావు ,సాధు చలపతిరావు, ధూళిపాళ్ల వివేకానంద , చీమలమర్రి సురేష్, ఉమాకాంత్, హిందూ శర్మ, వినుపాముల శివ, రవి పాజర్ల, బచ్చలి రఘు, పొనుగోటి ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సురభి పవన్, టిడిపి నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోనా దానయ్య , ప్రజా హక్కుల వేదిక బత్తుల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర ఏపీఎస్ఆర్టీసీ డిపో డి యమ్ తో భేటీ అయిన శివరామకృష్ణ

**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 19**



మడకశిర ఆర్టీసీ డిపోలో డి యామ్ గా విధులు నిర్వహిస్తున్న సుబ్బారామయ్య రెడ్డి విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను, కండక్టర్లను ఇతర సిబ్బందిని అనవసరంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా సుదూర ప్రాంతాలకు డ్యూటీలో భాగంగా డబ్రైవర్లుగా వెళ్తున్న డ్రైవర్ల విషయంలో దాదాపు 48 గంటలు పని చేయించుకుని మూడు రోజులు మాస్టర్ ఇవ్వాల్సి ఉంటే ఉద్దేశపూర్వకంగానే రెండు రోజులు మాస్టర్ ఇచ్చి మడకశిర డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాడు అనే విషయము తెలుసుకొన్న శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు బహుజన చైతన్య వేదిక. తన బృందంతో డిపో డిఎం ను కలిసి మడకశిర ఆర్టీసీ సిబ్బంది పట్ల అతను వ్యవహరిస్తున్న విధానాన్ని ఖండించి ఆర్టీసీ సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న విధానంమరియు శ్రమను దోచుకోవడం చట్టరీత్య నేరమని చూసిస్తూ ఆర్టీసీ నియమనిబంధనల ప్రకారం మస్టర్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది. అంతేకాకుండా ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుతున్న వారిని కూడా అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నాడని విషయాన్ని డిఎం కి గుర్తు చేస్తూ వారి టైమింగ్ ప్రకారం బస్సులు నడుపుకొని అవకాశాన్ని మీరే అగ్రిమెంట్ ద్వారా ఇచ్చి ఇచ్చి ఉంటారనే విషయాన్ని ఆయనకు తెలియజేయడం జరిగినది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రజల సౌకర్యార్థం బస్సులు నడపాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, హిందూపురం నాగార్జున, మెలవాయి రవికుమార్, హిందూపురం చింటూ, పృద్వి, రాజశేఖర్, బెంగుళూరు గణేష్ పైడేటి గంగాధరప్ప పైడేటి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారం లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు





**వి ఆర్ ఓ లు బాధ్యతా యుతంగా విధులను నిర్వర్తించండి**

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్**

**ఐరాల, మార్చి 19 స్వర్ణ సాగరం**

ఐరాల మండలం ప్రజల నుండి అందిన రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలని ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జి. విద్యాధరి వీఆర్వోలను హెచ్చరించారు.

బుధవారం ఐరాల మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా రెవెన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం తహసిల్దార్కార్యాలయానికి రావడం జరుగుతుందని సమస్యల నిమిత్తం వచ్చే ప్రజలతో సావధానంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని నిర్ణీత గడువు లోపల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులలో అందిన అర్జీలు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారం నకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను సిద్ధం చేయాలని సకాలంలో పరిష్కారానికి తహసిల్దార్ కి సహకరించాలన్నారు.పిటీషనర్ కి నోటీసు ఇచ్చిన సమయంలో కనపరిచిన తేదీ నే విచారణకు హాజరు కావాలని అర్జీదారులను తెప్పించుకోరాదని సమస్యల పరిష్కారంలో కాలయాపన తగదని ఈ విషయంలో ఎటువంటి అలసత్వం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందజేయాలన్నారు.అర్జీల పరిష్కారానికి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజల స్పందన తెలుసుకోవడం జరుగుతున్నదని ఈ స్పందనలో వాళ్ల అడిగే ప్రశ్నలకు అర్జీదారులు చెప్పే సమాధానంలో ఎటువంటి నెగటివ్ ఫీడ్ బ్యాక్ తెలిపిన ఆ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలతో సహా జిల్లాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని బాధ్యతాయుతంగా పారదర్శకంగా పనిచేయాలని ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వి ఆర్ ఓ లను హెచ్చరించారు.పచ్చదనం పెంపునకు చర్యలు చేపట్టండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మొక్కల పెంపకం చేపట్టాలని కార్యాలయము పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ మహేష్ కుమార్ సిబ్బంది ఉన్నారు .

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్





**పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటు లో వుంచండిఇంచార్జ్ కలెక్టర్**

**కాణిపాకం, మార్చి 19 స్వర్ణ సాగరం**

కాణిపాకం జిల్లా వ్యాప్తంగా మార్చి 17 నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల లో భాగంగా బుధవారం ఐరాల మండలం కాణిపాకం జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ను పర్యవేక్షించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జి.విద్యాధరి. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మార్చి 17 నుండి ప్రారంభమైన పరీక్షల నిర్వహణ ఏప్రిల్ 01 వరకు పగడ్బందీ గానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.జిల్లాలో 118 పరీక్షా కేంద్రాలలో దాదాపు 21 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. వేసవి కాలం ను దృష్టి ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతి తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందు బాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద 163 భారత న్యాయ సంహిత నియమాలు వర్తిస్తాయని తెలిపారు.కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అర్థగంట ముందు గానే చేరుకోవాలని, హడావిడి లేకుండా ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయడం ద్వారా మంచి ఫలితాలను సాధించ వచ్చనని సూచించారు.ఇన్చార్జి కలెక్టర్ వెంట ఐరాల తహసిల్దార్ మహేష్ కుమార్, ఇతర అధికారులు కలరు.

# వైయస్ఆర్ పేరు తొలగించటం అన్యాయం

**వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 19**



విశాఖ స్టేడియానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించటం అన్యాయమని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వాకంతో బ్రాండ్ ఏపీ అనేది పాతాళంలోకి పడిపోయిందన్నారు.పేర్ల మార్పు మీద చూపే శ్రద్ధ రాష్ట్ర అభివృధి మీద లేక పోవడం దురదృష్టకరం అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక హెల్త్ యూనివర్సిటీ, వైయస్ఆర్ జిల్లాపేర్లను కూడా మార్చారు అని అన్నారు.దీనివలన ఏం సాధించారో వారికే తెలియాలని ఫైర్ అయ్యారు.వైయస్ జగన్ తెచ్చిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయటం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదని ఆక్షేపించారు.వాళ్లు చెప్పే ప్రాజెక్టులు,అభివృద్ధి అంతా కాగితాల మీదే ఉందని ఎద్దేవా చేశారు. ఫలకాల మీద పేరు తొలగించినా జనం గుండెల్లో నుంచి వైయస్ఆర్ పేరును తొలగించలేరని దద్దాల నారాయణ హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా స్వారమ్మ దేవి రథోత్సవం



**అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 19**

మండల సరిహద్దున ఉన్న మద్దెవు స్వారమ్మ దేవి రథోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆంధ్ర కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి రథోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారి మూల విగ్రహానికి తెల్లవారుజామున విశేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని మేళ తాళాల మధ్య రథోత్సవం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్టాపన చేశారు. అనంతరం అమ్మవారి నామస్మరణ చేస్తూ భక్తులు రథాన్ని లాగారు. మొక్కుబడిగా అరటి పండ్లు బెల్లం విసిరి భక్తిని చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా అరసికిరే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కరేకేతనహళ్లి మధ్యవు గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# పంచాంగ పుస్తక అవిష్కరణ,






గూడూరు, ప్రతినిధి, మార్చి 19 ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య గూడూరు శాఖావారి ,ఆధ్వర్యంలో మంగళవారం బ్రాహ్మణ భవనంలో పంచాంగ పుస్తక ఆవిష్కరణ, నెల్లూరు వాస్తవ్యులు పండితులు, గొప్ప బ్రాహ్మణ బందు ప్రీతి కలవాడు, ఆలూరు శిరోమణి శర్మ గారు వారి ధర్మపత్ని చేతుల మీద భవనములో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగినది. శిరోమణి శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులు అందరూ కూడా ఈ ఉగాది రోజున శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగం మీ ఇంటిలో చదవాలి అనికోరారు, అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ వారు గొప్ప సేవ దృక్పథం గలవారు పెంచలకోన లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు వారి భార్యాభర్తల చేతుల మీదుగా అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అని మెళ్ల శివ కుమార్ , సెక్రెటరీ చిట్టమూరు శ్రీనివాసరావు , కోశాధికారి విద్యా లలిత , దూబగుంట శ్రీనివాస్, వేపకొమ్మ నరసింహారావు , కడివేటి రామ్మూర్తి తదితరులు మరియు కనుమెళ్లవెంకట సుబ్బారావు , ఏలూరు ప్రకాశం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ జయప్రదం చేయండి,

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.నారాయణ.

గూడూరు, ప్రతినిధి, మార్చి 19, ఏ.పీ.ఎస్. ఆర్టీ.సీ.రిటైర్డ్ ఎంప్లాయిస్ దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27వ తేదీన చలో విజయవాడ మహా ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం రోజు తిరుపతి జిల్లా గూడూరు లోని ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ కార్యాలయము ముందు ఎం. శేషయ్య రిటైర్డ్ ఎంప్లాయిస్ గూడూరు డివిజన్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు సమస్యలను వివరిస్తూ అనేకసార్లు వినతి పత్రాలు సమస్యలను వివరించడం జరిగిందని, రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేయడం జరిగిందని, కొన్ని సమస్యలు పరిష్కారం అయినా అనేక పని సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నాయని నెలలు - సంవత్సరాలు గడుస్తున్నా సమస్యలకు పరిష్కారం లేకపోవడంతో చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, 01-01-2020 తరువాత అనేకమంది ఉద్యోగులు వివిధ కారణాల వలన ఉద్యోగ విరమణ చేసి ఉన్నారని, వీరిలో అనేక మందికి లీన్ ఎన్ క్యాష్ మెంట్ సొమ్ము, ఈనాటికీ అందలేదని, మరి కొంతమందికి గ్రాడ్యుటి తాలూకు సొమ్ములో కోత విధించారని, అలాగే మరి కొంతమందికి నెలవారి అందవలసిన పెన్షన్ సొమ్ము అందడం లేదని, 04-11-2022న, హయ్యర్ పెన్షన్ విధానంలో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని, కానీ ఈ తీర్పును అమలు చేయడానికి ఈ.పి.ఎఫ్.ఓ. అధికారులు సహకరించడం లేదని, అనేక ఇబ్బందులు పెడుతున్నారని, డిమాండ్ నోటీసులు సకాలంలో ఇంటర్నెట్ ద్వారా తెలుసుకోవడంలో జాప్యం వలన కానీ, ఇతర కారణాలవల్ల గాని అనేకమంది ఉద్యోగులు హయ్యర్ పెన్షన్ అవకాశం కోల్పోవడం జరుగుతుందని, వీరందరికీ మరో అవకాశం కల్పించవలసిందిగా ఈ.పీ.ఎఫ్.ఓ.ను కోరుతున్నామని వారు తెలియజేశారు. జీవితాంతం ఉపయోగపడే విధంగా డిజిటల్ కార్డులు ఇవ్వాలని అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఫ్రీ ట్రావెలింగ్ కు అనుమతించాలని ముఖ్యంగా సూపర్ లగ్జరీ బస్సులలో కూడా అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. పెన్షన్ దారుడు మరణిస్తే నామినీగా ఉన్న అతని భార్యకు జీవితాంతం పెన్షన్ చెల్లించాలని, కానీ పుట్టిన తేదీల్లో మార్పు జరిగిందని, పేరుతో కొన్ని అక్షరాలు తేడా ఉన్నాయని అనేక కారణాలు చెప్పి ఆమెకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని, అందువలన నిబంధనలను సులభతరం చేసి ఆర్టీసీ రికార్డులను ఆధారం చేసుకుని పెన్షన్ చెల్లించే ఏర్పాటు చేయవలసిందిగా వారు కోరడం జరిగింది. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగికి నెలకు రూ.1000/- నుండి గరిష్టంగా రూ.2,500/- లు మాత్రమే నెలవారి పెన్షన్ వస్తుందని, ఉద్యోగి సర్వీస్ లో ఉన్న సమయంలో తమ వేతనాల నుండి ఈ.పి.ఎస్.-95 స్కీం నిమిత్తం కొంతమంది సొమ్ము మినహాయించుకుని, కేంద్ర ప్రభుత్వం ఈ పెన్షన్ ఇస్తున్నారని, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగికి నెలసరి ఆదాయం చాలా తక్కువ ఉన్నందువలన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ వగైరా పథకాలు వర్తించే విధంగా ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ. వి.సి. అండ్ యం.డి గారు చేసుకొని తగిన ప్రయత్నం చేయాలని వారు కోరడం జరిగింది. రాష్ట్రంలో జిల్లాల్లో ఉన్న ఆర్టీసీ ఆసుపత్రులలో ఇద్దరు డాక్టర్లు నియమించాలని మగ డాక్టర్, లేడీ డాక్టర్, కచ్చితంగా ఉండాలని, రోగులకు అన్ని రకాల మందులు ఆర్టీసీ డిస్పెన్సరీల్లో ఇవ్వాలని పై సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 27-03-2025 గురువారం విజయవాడ - వి.సి. అండ్ యం.డి. కార్యాలయం వద్ద జరుగుచున్న మహాప్రదర్శనలో ఆర్టీసీలో రిటైర్డ్ అయిన సోదర, సోదరీమణులు, మరియు సర్వీసులో ఉన్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాప్రదర్శన జయప్రదం చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.వి.రమణయ్య రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ ఉపాధ్యక్షులు, ఎం. శేషయ్య రిటైర్డ్ ఎంప్లాయిస్ గూడూరు డివిజన్ యూనియన్ నాయకులు, వై.హరినాథ్ ట్రెజరర్,ఎస్.రత్నయ్య, ఏ. రాజారాం, ఈ.జయచంద్ర, సి.హెచ్.గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు విజయలక్ష్మి, తిరుపతమ్మ, బి.రామమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలి..

## వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్..



గూడూరు,పతినిధి, మార్చి 19, దర్గా వీధిలోని వైసీపీ మైనారిటీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నిరసన తెలిపారు ఈ బిల్లు వక్ఫ్ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమన్నారు ముస్లింల మతపరమైన హక్కులను హరిస్తూ వారి ఆస్తుల పై కబ్జా చేసే ప్రయత్నమని విమర్శించారు ఈ రాజ్యాంగ విరుద్ధమైన బిల్లును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు వ్యతిరేకించి ముస్లింలకు అండగా నిలవాలని అన్నారు. భారతదేశంలో ఎప్పుడూ లేనివిధంగా బీజేపీ పరిపాలన లో అనేక నల్ల చట్టాలను రాజ్యాంగ విరుద్ధంగా తీసుకువచ్చి ముస్లింల పై విద్వేషాలను రగిలిస్తుందని ఇది ఎంతో కాలం కొనసాగదని అన్నారు, వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరారు.

# వైద్యం సరిగా అందక వ్యక్తి మృతి



నెట్ వర్క్ ఇంచార్జి తెలంగాణ మార్చి 19 : ప్రైవేటు ఆసుపత్రుల నిర్లక్ష్యం మూలంగా వైద్యం కోసం వెళ్లే అమాయకుల ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. డాక్టర్ పట్టా లేని వైద్యులతో ఆసుపత్రులు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆస్పత్రి ఏర్పాటులో కనీస ప్రమాణాలు పాటించకుండా పుట్టగొడుగుల లాగా నెలకొల్పుతూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయి. అనుభవం లేని పట్టాలేని డాక్టర్ల వైద్యం వలన ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏ వైద్యం చేయాలో తెలియక ప్రాణాలు తీస్తున్నారు. సరిగ్గా ఇలాంటి ఘటనే మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ లో చోటుచేసుకుంది. కడుపు నొప్పితో బాధపడుతున్న వ్యక్తి ఆసుపత్రిలో చేరితే సరైన వైద్యం అందక మృతి చెందిన ఘటన హస్తినాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన బొమ్మకంటి నరేష్ (32) భార్య మాధవి, ఇద్దరు ఆడపిల్లలలో కలిసి బీఎన్ రెడ్డి నగర్ లోని చైతన్య నగర్ కాలనీలో నివాసముంటున్నారు. కాగా మంగళవారం ఉదయం నరేష్ కడుపునొప్పితో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు వెంటనే హస్తినాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సాయంత్రం నరేష్ మృతి చెందాడు. అంతే వైద్యులు సరియైన చికిత్స చేయకపోవడంతో నరేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. నరేష్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తనకు న్యాయం చేయాలని మృతుడి భార్య మాధవి కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. న్యాయం జరిగే వరకు కదిలేది లేదన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్కింగ్ ఫీజు వేలం 2 కోట్ల పన్నెండు లక్షలు



## వేలంపాటలో పాల్గొన్న సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ

కాణిపాకం, మార్చ్ 19 స్వర్ణ సాగరం

కాణిపాకం పంచాయతీ పార్కింగ్ ఫీజ్ వేలం టెండర్లు నిర్వహించిన పంచాయితీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ కుసుమకుమారి. బుధవారం 2025-26 సంవత్సరానికి గాను కాణిపాకం గ్రామ పంచాయతీ మరియు దేవస్థానము వారు సంయుక్తంగా నిర్వహించిన పార్కింగ్ ఫీజు వేలం నందు 2 కోట్ల పన్నెండు లక్షలతో కాణిపాకం కి చెందిన ఆర్.సెల్వం హెచ్చు పాట దారునిగా నిలిచారని ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి కుసుమ కుమారి తెలిపారు.ఆమె మాట్లాడుతూ మొదట సీల్డ్ టెండరు నందు మొత్తం 9 మంది పాల్గొనగా రెండు అప్లికేషన్ లు చెల్లనివి కాగా, మిగిలిన ఏడు అప్లికేషన్ నందు 2 కోట్ల పన్నెండు లక్షలతో కాణిపాకం కి చెందిన ఆర్.సెల్వం హెచ్చు పాట దారునిగా నిలిచారు. తదుపరి బహిరంగ వేలం నందు ఎవరూ పాల్గొనని కారణంగా సీల్డ్ టెండరు నందు హెచ్చు పాట దారునిగా నిలిచిన సెల్వం పార్కింగ్ ఫీజు వేలమును దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ అధికారులు, వేలం పాట దారులు,గ్రామస్తులు , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై మేల్శాంతిని కలిసిన మురళీధర్ ఆచార్యులు



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 19:-

శ్రీ క్రోధి నామ సంవత్సరం చివరి మాస పూజలలో భాగంగా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వాసుదేవ నంబూద్రి, సుదేష్ నంబూద్రి గార్లను మంగళవారం బైరెడ్డిపల్లి మురళీధర్ ఆచార్యులు కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు ప్రతి నెల ఉత్తరా నక్షత్రంలో జరిగే మహాసపూజలకు మురళీధర్ ఆచార్యులు హాజరు కావడం విశేషం.

# సిమెంట్ పనుల్లో నిబంధనలు తప్పనిసరి



పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చి19.

మండలంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సిమెంట్ పనుల్లో నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పంచాయితీ రాజ్ శాఖ డి ఈ సురేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం చిల్లకూరు వడ్డీ పాలెం గ్రామంలో ఉన్న వ్యవసాయ గోదాము వద్ద బెడ్ కాంక్రీట్ పనుల్లో భాగంగా జరుగుతున్న ప్రాథమిక దశ పనులను ఆయన పరిశీలించారు. సుమారు 16 లక్షలతో చేపడుతున్న ఈ పనుల్లో ఐదు మీటర్ల వెడల్పు 135 మీటర్లు పొడవుతో బెడ్ కాంక్రీట్ పనులు పటిష్టంగా పూర్తి చేయాలన్నారు. అలాగే చిల్లకూరు గిరిజన కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించారు. సిమెంట్ పనుల్లో నాణ్యత, నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, నాయకులు సంచి కృష్ణయ్య, దామెర ప్రసాద్ నాయుడు, పాపాడి రాజారెడ్డి, సన్నాడి వేణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 19



ఈరోజు బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప. మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ వారితో పాటు 20 మంది వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఈరలక్కప్ప బాగున్నావా అంటూ ఆప్యాయంగా పులకరిస్తూ మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి రావాలని ఎస్ ఎల్ ఈరలక్కప్ప ను పిలుపునిచ్చారు. మడకశిర నియోజకవర్గానికి ఇన్చార్జిగా ఎస్ ఎల్ ఈరలక్కప్పనే కొనసాగుతారు అని భరోసా ఇవ్వడం జరిగినది. అదేవిధంగా మడకశిర నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ఉష శ్రీ చరణ్, మడకశిర నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన శివరామకృష్ణ

మడకశిర స్వర్ణసాగరం మార్చి 19



శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం మెలవాయి గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబం పరిస్థితిని నాలుగు రోజుల క్రితం గమనించిన శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు, హిందూపురం నాగార్జున మరియు బహుజన చైతన్య వేదిక బృందంతో వెళ్లి ఆ పేద కుటుంబానికి ఒక రైస్ ప్యాకెట్ అవసరమైన నిత్యవసర సరుకులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, మెల్లవాయి రవికుమార్, హిందూపురం చింటూ, పృద్వి, పెనుగొండ రాజశేఖర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భూతప్ప సేవ



రోళ్ల స్వర్ణసాగరం మార్చి 19

మండల కేంద్రం నందు ఉన్న లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భూతప్ప సేవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆంధ్ర కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారి మూల విగ్రహానికి తెల్లవారుజామున విశేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం భూతప్ప సేవే ఉత్సవమూర్తిని మేళ తాళాల మధ్య గుడి వద్దకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్టాపన చేశారు. అనంతరం స్వామి వారి నామస్మరణ చేస్తూ దీర్ఘకాలిక రోగులతో బాధపడుతున్న భక్తులు, పెళ్లి కాని వారు, పిల్లలు కాని వారు మొక్కుబడిగా భూతప్ప సేవ కాలి స్పర్శ తగలడానికి అనేక మంది భక్తులు కిలోమీటరు మేరా రోడ్డు వెంబడి బోర్ల పడుకొన్నారు. అరటి పండ్లు బెల్లం వేసి భక్తిని చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా రోళ్ల పోలీస్ సిబ్బంది వారు బందోబస్తే నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం వీరజ్జనపల్లి గ్రామానికి చెందిన ఎస్సి కాలనీ వాసులు భక్తుశ్రద్ధలతో ఉపవాస ముండి భూతప్ప సేవలో పాల్గొని స్వామి వారిని పూజించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎడ్యుకేషన్ లోన్ లేటుగా చెల్లిస్తే ఇంత పెద్ద ప్రయోజనం ఉందా..




ఒక ఎంబీఏ గ్రాడ్యుయేట్ రెడిట్ లో పంచుకున్న పోస్ట్ ఇప్పుడు వైరలవుతోంది. తన ఎడ్యుకేషన్ లోన్ ను చెల్లించడంలో అతడు తీసుకున్న కాల వ్యవధే ఇందుకు కారణం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బెంగుళూరు పూర్వ విద్యార్థి అయిన తాను తన లోన్ విషయంలో చేసిన పనిని తెలివైనదిగా చెప్పుకుంటున్నాడు. మూడు నుంచి నాలుగేళ్లు పట్టే లోన్ ను తాను ఏకంగా ఎనిమిదేళ్ల పాటు చెల్లించినట్టు చెప్పాడు. ఇతగాడి ఆర్థిక విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఐఐఎం బెంగళూరు నుండి పట్టభద్రుడినయ్యాక కూర్చుని ఎంబీఏ తరహా ఆర్థిక విశ్లేషణ చేసాను. తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ ను తిరిగి చెల్లించడానికి తొందరపడటం ఎందుకని అనిపించింది. నేను తీసుకున్న నిర్ణయాల్లో ఇది అతిపెద్దది. చాలా మంది దీని ట్యాక్స్ ప్రయోజనాలను పట్టించుకోరు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఇ కింద, పన్ను చెల్లింపుదారులు ఎనిమిది సంవత్సరాల వరకు చెల్లించే వడ్డీపై 100% పన్ను మినహాయింపు పొందుతారు. అదే మీరు ఒక వేళ రెండు నుంచి మూడేళ్ల లోపు లోన్ తిరిగి చెల్లించేస్తే ఈ ముఖ్యమైన బెనిఫిట్ ను నష్టపోతారు. మనకున్న పూర్తి పీరియడ్ ను ఉపయోగించుకుని ట్యాక్స్ పేయబుల్ ఆదాయాన్ని మనమెందుకు ఆదా చేసుకోకూడదు? అంటూ అతడు ప్రశ్నించాడు. ఇక రెండో కారణం విషయానికొస్తే.. ఈ రెడిట్ యూజర్ రూ. 20 లక్షల రుణం తీసుకున్న రుణగ్రహీత కేసును ఉదాహరణగా చూపించాడు. 9 శాతం వడ్డీతో, రూ. 20 లక్షల అసలు మొత్తం అలాగే ఉండదు. మీరు తిరిగి చెల్లించడం ప్రారంభించే సమయానికి, పెరిగిన వడ్డీ కారణంగా అది రూ. 25-27 లక్షలకు పెరగవచ్చు అని తెలిపాడు. రుణం వడ్డీ విభాగంలో ఎక్కువ భాగాన్ని మొదటి కొన్ని సంవత్సరాలలో బ్యాంకు సేకరిస్తుందని వివరించాడు. ఎందుకంటే ఈఎంఐ వడ్డీ భాగం మొదటి కొన్ని సంవత్సరాలలో ఈ ఎంఐ ప్రధానంగా తిరిగి చెల్లించే భాగం కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. "నా డబ్బునంతా త్వరగా తిరిగి చెల్లించడానికి బదులుగా, నేను దానిని పొదుపులు పెట్టుబడులతో బ్యాలెన్స్ చేసుకున్నాను" అని అతడు తెలిపాడు.

# మస్క్‌తో అంబానీ బిగ్ డీల్!



ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్‌కు చెందిన ఏరో స్పేస్ కంపెనీ స్పేస్ ఎక్స్‌తో.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, భారత అపరకుబేరుడు ముకేశ్ అంబానీ డీల్ చేసుకున్నారు. రిలయన్స్ గ్రూప్ డిజిటల్ సంస్థ అయిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్.. స్పేస్ ఎక్స్‌కు పూర్తి స్థాయి అనుబంధ సంస్థగా ఉన్నటువంటి స్టార్ లింక్ సర్వీసెస్‌తో జట్టుకట్టింది. ఇది శాటిలైట్ ఆధారిత టెలికాం సేవలను అందిస్తుండగా ఇప్పుడు భారత్‌లో జియో కోసం పనిచేయ నుంది. అయితే.. మార్చి 11 న భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇదే స్టార్ లింక్‌తో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరుసటి రోజే జియో అలాంటి డీల్‌ను కుదుర్చుకోవడం విశేషం. దేశీయంగా ప్రత్యర్థులుగా ఉన్న జియో, ఎయిర్‌టెల్‌కు ఇప్పుడు ఒకే సంస్థ.. భారత్‌లో శాటిలైట్ హైస్పీడ్ ఇంటర్నెట్ సర్వీసులను అందిస్తుందన్న మాట. భారత్‌లోనూ స్టార్ లింక్ సంస్థకు అనుమతులు లభించిన తర్వాత.. ఈ రెండు సంస్థలు అంటే జియో, ఎయిర్‌టెల్ శాటిలైట్ హైస్పీడ్ ఇంటర్నెట్ సేవల్ని అందుబాటులోకి తీసుకురానున్నాయని చెప్పొచ్చు. ఈ మేరకు మార్చి 12న జియో.. ఈ ఒప్పందం గురించి వెల్లడించింది. తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఒప్పందం వివరాల్ని ప్రస్తావించింది. 'అందరికీ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించేందుకు.. ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ సిస్టమ్‌తో స్టార్ లింక్‌ను లింక్ చేయడం ద్వారా మా పరిధి మరింత విస్తరించనున్నాం. ఈ డీల్ అనేది ఏఐ ఆధారిత యుగంలో కూడా హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను మరింత పెంచడంలో దోహదపడుతుంది.' అని జియో వెల్లడించింది. జియో తన రిటైల్ అవుట్‌లెట్స్ సహా ఆన్‌లైన్ వేదికగా స్టార్ లింక్ సేవల్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించింది. పరస్పరం తమ ప్రయోజనాల్ని అందిపుచ్చుకొని రెండు కంపెనీలు ముందుకు సాగనున్నట్లు జియో.. తన ప్రకటనలో వెల్లడించింది. దీనికి ముందు రోజే.. ఎయిర్‌టెల్ స్టార్ లింక్ ఒప్పందం గురించి వివరించింది. స్టార్ లింక్‌తో ఒప్పందం ద్వారా.. దేశంలోని మారుమూల గ్రామాలకు కూడా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు కఅషి చేస్తామని స్పష్టం చేసింది.

# ఐపీఎల్ కోల్‌కతా టైటిల్ నిలబెట్టుకునేనా?

స్పోర్ట్స్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్-18 మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ (కెకెఆర్) డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. 2024 సీజన్‌లో ఏమాత్రం అంచనాల్లేకుండా బరిలోకి దిగిన కోల్‌కతా ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. టైటిల్‌ను చేజిక్కించు కొనే క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను క్వాలిఫయర్-1తో పాటు ఫైనల్‌లోనూ చిత్తు చేసి హ్యాట్రిక్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. కానీ ఈసారి కోల్‌కతాకు పెను సవాళ్లు ఎదురవుతున్నాయి. దశాబ్ది విరామం తర్వాత తమకు ట్రోఫీని అందించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను సైతం పక్కనబెట్టి అతడిని వేలానికి వదిలేసిన కెకెఆర్ యాజమాన్యం పెద్ద తప్పే చేసింది. ఈ క్రమంలోనే ఈ ఫార్మాట్‌లో గొప్ప రికార్డేమీ లేని అజింక్యా రహానేకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. శ్రేయస్‌ను వదులుకున్న కెకెఆర్ యాజమాన్యం వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను ఏకంగా రూ. 23.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఈ క్రమంలో అతడికే సారథ్య పగ్గాలు అప్పజెప్పుతారని అంతా భావించినా.. టీమ్ మేనేజ్‌మెంట్ అనూహ్యంగా రహానేను కెప్టెన్‌గా, వెంకటేశ్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వీరు ఈసారి కెకెఆర్‌ను ఏ మేరకు ముందుకు తీసుకెళ్తారనేది ఊహాజనితం. రహానే గతేడాది జరిగిన సయ్యిద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో 164.56 సగటుతో టాప్ స్కోరర్(469)గా నిలిచాడు. ఇక 2021 నుంచి కోల్‌కతాకు ఆడుతూ గత సీజన్‌లో 46 సగటుతో 370 పరుగులు చేసిన వెంకటేశ్ మిడిలార్డర్‌లో అత్యంత కీలకం. తనదైన రోజున అతడి విధ్వంసం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుంది. మిడిలార్డర్‌తో పాటు లోయరార్డర్‌లో దుర్భేధ్యమైన లైనప్ కెకెఆర్ సొంతం. సిక్సర్ల రింకూ సింగ్, హార్డ్ హిట్టర్లు ఆండ్రీ రస్సెల్, మన్‌దీప్ సింగ్ వంటి నాణ్యమైన ఫినిషర్లు కోల్‌కతాకు ఉన్నారు. ఇక భారత చాంపియన్స్ ట్రోఫీలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నైట్‌రైడర్స్‌కు వెలకట్టలేని ఆస్తి. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్‌కు సహకరించే ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై అతడు అత్యంత ప్రమాదకారి. నరైన్‌కు అండగా వరుణ్ మ్యాజిక్ చేస్తే ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టడం ఖాయం.

## అప్పుడు విరాట్‌తో కలిసి.. ఇప్పుడు ఐపిఎల్ అంపైర్‌గా




2008లో జరిగిన అండర్-19 ప్రపంచకప్‌ను భారత్ దక్కించుకుంది. ఈ టోర్నమెంట్‌లో టీం ఇండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఉండగా.. మరో స్టార్ ఆటగాడు రవీంద్ర జడేజా కూడా ఈ జట్టులో సభ్యుడే. అయితే ఈ టీంలో ఆడిన ఓ ఆటగాడు ఇప్పుడు ఐపిఎల్‌కు అంపైర్‌గా రానున్నాడు. 2008 అండర్-19 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తన్మయ్ శ్రీవాస్తవ ఇప్పుడు ఐపిఎల్‌కు అంపైర్‌గా రానున్నాడు. తన్మయ్ శ్రీవాస్తవ సొంత రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన క్రికెట్ అసోసియేషన్ ఈ విషయాన్ని వెల్డడించింది, 'నిజమైన ఆటగాడు ఎప్పుడు మైదానం విడిచిపెట్టడు. అతని పాత్ర మాత్రమే మారింది. ఈ కొత్త ప్రయాణంలో తన్మయ్‌కి ఆల్ ది బెస్ట్" అంటూ ఉత్తర్‌ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అండర్-19 జట్టులో అద్భుత ప్రదర్శన చేసినా.. అతనికి పెద్దగా అవకాశాలు రాలేదు. 2008-12 వరకూ ఐపిఎల్‌లో ఆడిన అతను 7 మ్యాచుల్లో 8 పరుగులు మాత్రమే చేశాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో 90 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, 44 లిస్ట్-ఎ, 34 టి-20లు ఆడి 7వేలకు పైగా పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 81 హాఫ్ సెంచర్నీల ఉన్నాయి. ఐదేళ్ల క్రితం ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చిన తన్మయ్.. దేశవాలీ క్రికెట్‌లో అంపైర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# కీలక నిర్ణయంపై బీసీసీఐ యూటర్న్?



ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడింది. తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో ఆ జట్టు 3 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూడగా, ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు పేలవ ప్రదర్శన తర్వాత బీసీసీఐ కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే ఇప్పుడు ఇండియా టుడే ప్రకారం.. బీసీసీఐ తన నిర్ణయం నుండి వెనక్కి తగ్గవచ్చు. బీసీసీఐ అధికారి ఒకరు ఇండియా టుడేతో మాట్లాడుతూ.. ఆటగాళ్లు తమ కుటుంబాలను, సన్నిహిత వ్యక్తులను ఎక్కువ కాలం పర్యటనలో ఉంచాలనుకుంటే, భారత క్రికెట్ నియంత్రణ మండలి తన నిబంధనలను మార్చడాన్ని పరిగణించవచ్చని ఆయన తెలిపారు. అయితే అలా చేయడానికి ముందు ఆటగాళ్లకు బోర్డు అనుమతి అవసరం. ఆటగాళ్లు తమ కుటుంబాలు ఎక్కువ కాలం పర్యటనలో ఉండాలని కోరుకుంటే వారు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. బీసీసీఐ తన సొంత నిర్ణయం ప్రకారం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత ఆటగాళ్లు వారి కుటుంబాలతో ప్రయాణించకుండా నిషేధిస్తూ బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బోర్డు తీసుకున్న ఈ నిర్ణయంపై విరాట్ కోహ్లీ, కపిల్ దేవ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవలే భారత జట్టు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పుడు భారత ఆటగాళ్ళు ఐపీఎల్‌లో బిజీగా ఉంటారు. మార్చి 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. దీని తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. ఈ సమయంలో రెండు జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడతారు. జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుండగా, చివరి టెస్ట్ మ్యాచ్ జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు జరుగుతుంది.



## మరి ఇంత బోల్డ్‌గానా.. జినాల్ జోషి ఫోటోలు వైరల్



# పార్లమెంట్‌కి వెళుతున్న రామ్ చరణ్.. నమ్మలేకపోతున్నారా!

ఏంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళుతున్నారా, ఇది నిజమా అని మీలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి కదా. రియల్ లైఫ్‌లో కాదు కాని రీల్ లైఫ్‌లో పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నాడట రామ్ చరణ్. త్వరలో సినిమా షూటింగ్ కోసం యూనిట్ సభ్యులు ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలుస్తుంది. కథలో భాగంగా కొన్ని కీలక సన్నివేశాలను ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో చిత్రీకరించాల్సి ఉందట. అంతే కాకుండా జామా మసీదు పరిసర ప్రాంతాల్లోనూ సినిమా షూటింగ్ నిర్వహించేందుకు బుచ్చిబాబు ప్లాన్ చేయడంతో నిర్మాతలు పర్మీషన్స్ కూడా తీసుకున్నారని సమాచారం. త్వరలోనే చరణ్‌తో పాటు కీలక నటీనటులు, సాంకేతిక నిపుణుల బృందం ఢిల్లీ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొన్నటి వరకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో, శివారు ప్రాంతంలో షూటింగ్ జరుపుకుంది. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ వివిధ ఆటలు ఆడతాడని సమాచారం. సాధారణంగా స్పోర్ట్స్ డ్రామా అంటే ఒకే ఆట నేపథ్యంలో ఉంటుంది. కాని ఈ చిత్రంలో రామ్ చరణ్ పలు ఆటలు ఆడతాడట. ఆట కూలీ పాత్రలో రామ్ చరణ్ కనిపించబోతున్నారని వార్తలు వస్తుండగా, దీనిపై క్లారిటీ రావలసి ఉంది. ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడని వైవిధ్యభరిత కాన్సెప్ట్‌తో ఈ సినిమాని రూపొందించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమా టీజర్‌ని రామ్ చరణ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో సినిమా టైటిల్‌ను రివీల్ చేసే అవకాశం కూడా కనిపిస్తుంది. ఇదే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏ ఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది.



# ఆ దర్శకుడితో నాగార్జున 100వ సినిమా?

చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్.. ఈ నలుగురిని టాలీవుడ్‌కి నాలుగు స్తంభాలు అంటారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యధిక సినిమాలలో హీరోలుగా నటించింది వీరే. చిరంజీవి ఇప్పటికే 156 చిత్రాలకు పైగా నటించగా.. బాలకృష్ణ కూడా సెంచరీ పూర్తి చేశాడు. ఇక ఇప్పుడు నాగార్జున(%చీఘ్రుఖతీయబఅఖ%) తన 100వ సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే హీరోగా 99 చిత్రాల్లో నటించిన నాగ్.. తన సెంచరీ మూవీ కోసం ఆచి తూచి వ్యవహరిస్తున్నాడు. నాగ్ సోలో హీరోగా నటించిన చివరి చిత్రం 'నా సామి రంగ'. ఇది గతేడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజైంది. ఆ తర్వాత సోలో సినిమా ఇంత వరకూ ప్రకటించలేదు. ఇప్పుడు తన బెంచ్ మార్క్ సినిమా కోసం అదిరిపోయే ప్లాన్ వేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. కింగ్ నాగ్ నటించబోయే 100వ సినిమాని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మార్చేందుకు స్కెచ్ వేస్తున్నట్లు ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది ప్రస్తుతం నాగార్జున 'కుబేర', 'కూలీ' చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఇవి పూర్తయిన తర్వాత 100వ సినిమా ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉంది. తాజా వార్తల ప్రకారం, ఈ చిత్రానికి తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వం వహించనున్నారని సమాచారం. కార్తీక్ గతంలో తమిళంలో 'నితం ఓరువానం" చిత్రానికి దర్శకత్వం వహించారు.ఈ సినిమా తెలుగులో 'ఆకాశం' పేరుతో డబ్ అయ్యింది. ఇక్కడ ఆశించిన స్థాయిలో ఆ చిత్రం ఆడలేదు కానీ దర్శకుడు కథను తెరపై చూపించిన విధానం నాగ్‌కి బాగా నచ్చిందట. వెంటనే అతన్ని పిలిపించి..వందో చిత్రం బాధ్యతలు అప్పజెప్పాడట. తన 100వ విజువల్ వండర్‌గా, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని నాగ్ కోరుకుంటున్నట్లు గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నిన్న మొన్నటి వరకు నాగార్జున వందో చిత్రానికి పూరి జగన్నాథ్, బెజవాడ ప్రసన్న కుమార్, తమిళ్ డైరెక్టర్ మోహన్ రాజా, నవీన్ పేర్లు గట్టిగా వినిపించాయి.. అయితే, తాజా సమాచారం ప్రకారం కార్తీక్‌తోనే ఈ ప్రాజెక్ట్ ఖరారైనట్లు కనిపిస్తోంది. షూటింగ్ ఈ ఏడాది చివరలో లేదా 2026 ప్రారంభంలో మొదలయ్యే అవకాశం ఉంది. నాగ్ అభిమానులకు ఆకట్టుకునేలా ఓ సూపర్ స్టోరీని రెడీ చేశాడట కార్తీక్. రూ. 100 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా రేంజ్ లో నాగ్ సెంచరీ మూవీని తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# మోహన్ బాబు బర్త్ డే స్పెషల్.. మహదేవ శాస్త్రి గ్లింప్స్ చూశారా?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ మూవీని ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా భారీ బడ్జెట్‌తో అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రంలోని పలువురు అగ్రతారల ఫస్ట్ లుక్ పోస్టర్లను ఆడియన్స్‌కు పరిచయం చేశారు. ఈ మూవీలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంలో మోహన్ బాబు మహదేవ శాస్త్రి పాత్రలో అభిమానులను అలరించనున్నారు. ఇవాళ ఆయన పుట్టిన రోజు కావడంతో ప్రత్యేక గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. మహదేవ శాస్త్రి పాత్రను పరిచయం చేసే సాంగ్‌ను గ్లింప్స్ రూపంలో రిలీజ్ చేశారు. ఈ పాటను ఓకేసారి ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆడియన్స్‌కు పరిచయం చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.